సాక్షి ఖమ్మం

గురువారం । 11 । మే । 2023

గరిష్ఠం / కనిష్ఠం 42° / 26°

వాతావరణం
జిల్లాలో గురువారం ఉదయం నుంచే ఎండ ప్రభావం మొదలవుతుంది. మధ్యాహ్నం పలుచోట్ల వడగాలులు వీస్తాయి.

న్యూస్‌రీల్

వ్యాక్సినేషన్ నూరు శాతమే లక్ష్యం

నేలకొండపల్లి: జిల్లాలో నూరు శాతం వ్యాక్సినేషన్ పూర్తి చేయడమే లక్ష్యంగా ఉద్యోగులు కృషి చేయాలని జిల్లా వ్యాక్సినేషన్ మేనేజర్ రమణ సూచించారు. మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం వ్యాక్సినేషన్‌ను పరిశీలించిన ఆయన మాట్లాడారు. అర్హులైన గర్భిణులు, చిన్నారులను గుర్తించి క్రమం తప్పకుండా టీకాలు వేయాలని తెలిపారు. మండల వైద్యాధికారి శ్రావణ్‌కుమార్, ఉద్యోగులు దుర్గ, వీరన్న, చంద్రశేఖర్, బేబిరాణి పాల్గొన్నారు.

కూసుమంచి పీహెచ్‌సీకి ఎన్‌క్వాస్ గుర్తింపు

కూసుమంచి: కూసుమంచిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు గాను కేంద్రప్రభుత్వం నుంచి ఎన్‌క్వాస్ (నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్) పురస్కారానికి ఎంపికైంది. ఈ మేరకు బుధవారం సమాచారం అందిందని వైద్యాధికారి కె.కిషోర్ వెల్లడించారు. గతనెలలో పర్యటించిన కేంద్ర బృందం పీహెచ్‌సీల్లో అందుతున్న సేవలకు 81.38శాతం మార్కులు కేటాయించగా ఈ అవార్డు ప్రకటించిన నేపథ్యాన ఏటా కేంద్రం నుంచి రూ.3లక్షల నిధులు అందనున్నాయి. కాగా, ఈ పీహెచ్‌సీకి గతంలో కాయకల్ప అవార్డు కూడా లభించింది.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త

ఖమ్మంలీగల్: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పాటించాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి మహమ్మద్ అబ్దుల్ జావేద్‌పాషా సూచించారు. ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెంలోని జిల్లా జైలును బుధవారం సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. వరంగల్ కోర్టులకు సంబంధించి కొందరు ముద్దాయిలు తాము నేరాంగీకారానికి సిద్ధమేనని న్యాయమూర్తికి తెలపగా వారి దరఖాస్తులను పంపించాలని ఆదేశించారు.

కాస్త మెరుగు!



టాపర్లను అభినందిస్తున్న కలెక్టర్ గౌతమ్, పక్కన అధికారులు

- ఎస్సెస్సీ ఫలితాల్లో జిల్లాకు 18వ స్థానం
- 16,826మందిలో 220మందికే 10 జీపీఏ
- ఫలితాల్లో బాలికలకే పైచేయి

ఖమ్మం సహకారనగర్: పదో తరగతి ఫలితాల్లో ఈ ఏడాది కూడా ప్రైవేట్ విద్యాసంస్థలదే హవా కొనసాగింది. ఫలితాల్లో జిల్లా రాష్ట్రస్థాయిలో ఖమ్మం 18వ స్థానంలో నిలిచింది. గతేడాది 22వ స్థానంలో ఉండగా.. ఈసారి కాస్త మెరుగైనట్లయింది. జిల్లాలోని 427 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 16,826 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. 14,928మంది ఉత్తీర్ణత సాధించడంతో 88.72గా ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఇక ఎప్పటిలాగే బాలుర కంటే బాలికల ఉత్తీర్ణత శాతమే ఎక్కువగా ఉంది. కాగా, ప్రభుత్వ యాజమాన్యాల్లోని పాఠశాలల్లో మొత్తం 19మందే 10జీపీఏ సాధించగా, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 201మంది 10జీపీఏ సాధించారు. మొత్తంగా జిల్లాలో 220 మందే 10జీపీఏ సాధించడం గమనార్హం.

వంద శాతానికి దూరమే..

■ జిల్లాలో 468 ఉన్నత పాఠశాలలు ఉండగా.. ఎయిడెడ్ పాఠశాలలు తొమ్మిదింట్లో ఒక్కటి కూడా 100శాతం ఫలితాలు సాధించలేదు. ఇక 21 ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కటి కూడా నూరు శాతం ఫలితాలు సాధించలేదు. జెడ్పీ పరిధిలో 190పాఠశాలలకు గాను 16 పాఠశాలల్లో నూరు శాతం ఫలితాలు నమోదవడం విశేషం. అయితే, ప్రైవేట్ పాఠశాలలు 171కి గాను 66 పాఠశాలలు నూరుశాతం ఫలితాలు సాధించగా, 201 మంది 10జీపీఏ సాధించారు.

■ జిల్లాలోని 14 కేజీబీవీల నుంచి 547మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 452మంది ఉత్తీర్ణత(83శాతం) సాధించారు. రఘునాథపాలెం కేజీబీవీ విద్యార్థిని పూజిత స్ఫూర్తి 9.5, బోనకల్ విద్యార్థిని ఎస్.మానస 9.3, ఖమ్మం రూరల్ విద్యార్థులు కావ్య, సైనిక, హేమిమా, పెనుబల్లి విద్యార్థిని వి.యాసుమని 9.3 జీపీఏతో ఉత్తీర్ణులయ్యారు.

టాపర్లకు కలెక్టర్ అభినందనలు

ఇంటర్, పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కలెక్టర్ గౌతమ్ అభినందించారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆయన వారిని అభినందించి మాట్లాడుతూ లక్ష్యాలను చేరుకునేలా కష్టపడి చదవాలని సూచించారు. వివిధ ప్రభుత్వ యాజమాన్యాల పరిధిలోని కళాశాలల్లో ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన ఆదిలక్ష్మి, ప్రస్తుతి, రవళి, మేఘన, లావణ్య, లక్ష్మణ్‌రావు, మైనారిటీ కావ్య, రంజాన్ బాషా, సమీరాను కలెక్టర్ అభినందించగా, డీఈఓ సోమశేఖర శర్మ, మైనార్టీ, బీసీ, సాంఘిక సంక్షేమ శాఖ గురుకులాల ఆర్సీఓలు అరుణకుమారి, జ్యోతి, ప్రత్యూష పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాలు ఇలా..

మొత్తం విద్యార్థులు	16,826
ఉత్తీర్ణత	14,928 (88.72%)
బాలురు	8,739
ఉత్తీర్ణత	7,604 (87.01%)
బాలికలు	8,087
ఉత్తీర్ణత	7,324 (90.57%)

సత్తా చాటిన గురుకులాల విద్యార్థులు

ఖమ్మంమయూరిసెంటర్: పదో తరగతి ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ గురుకులాలు, హాస్టళ్ల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. జిల్లాలోని 12 ఎస్సీ గురుకుల పాఠశాలల నుంచి 918 మంది విద్యార్థులకు గాను 880 మంది(95.86 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఎర్రుపాలెం గురుకులంలో 100 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఇక జిల్లాలో 12 బీసీ గురుకులాల్లో 824మంది విద్యార్థులకు 798 మంది(96.8 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఐదుగురు విద్యార్థులు 10 జీపీఏ సాధించారు. గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలోని తొమ్మిది ఆశ్రమ పాఠశాలల నుంచి 317 మందికి 240 మంది(75.71 శాతం), తొమ్మిది గిరిజన సంక్షేమ వసతిగృహాల్లో 151 మంది విద్యార్థులకు 124 మంది(82.12 శాతం) ఉత్తీర్ణత సాధించారు. అలాగే, ఎస్సీ సంక్షేమ శాఖ పరిధి 36 వసతిగృహాల నుంచి 501 మందికి 436 మంది(87.02 శాతం) ఉత్తీర్ణత సాధించారని అధికారులు వెల్లడించారు.

నూరు శాతం ఫలితాలు...

ముదిగొండ మండలంలోని మాదాపురం, మేడేపల్లి, బాణాపురం, చిరుమర్రి, పెద్ద మండవ జెడ్పీ ఉన్నత పాఠశాల, బోనకల్ మండలం బ్రాహ్మణపల్లి ఉన్నత పాఠశాల, ఎర్రుపాలెం మండలం రేమిడిచర్ల జెడ్పీ పాఠశాల, ఎర్రుపాలెం గురుకులం, కారేపల్లి మండలం గేటుకారేపల్లి హైస్కూల్‌లో వంద శాతం ఉత్తీర్ణత నమోదైంది. ఏన్కూరు గురుకులంలో వంద శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈపాఠశాల విద్యార్థులు జి.వినయ్, సీహెచ్.ప్రేమ్‌కుమార్ 10 జీపీఏ సాధించారు. సత్తుపల్లి మండలం పాతసెంటర్ హైస్కూల్, ఎన్టీఆర్‌నగర్ హైస్కూ ల్, కిష్టారం, సదాశివునిపేట హైస్కూళ్లలో కూడా నూరుశాతం ఫలితాలు వచ్చాయి.



10 జీపీఏ సాధించిన ఏన్కూరు గురుకులం విద్యార్థులు వినయ్, ప్రేమ్‌కుమార్

రైతుల కోసం టోల్‌ఫ్రీ నంబర్లు

1077, 90632 11298 నంబర్లు ప్రకటించిన కలెక్టర్

- ధాన్యం కొనుగోళ్లలో ఇబ్బందులపై సమాచారం ఇవ్వాలని సూచన

ఖమ్మం సహకారనగర్: ధాన్యం కొనుగోలు, రవాణా తదితర అంశాల్లో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే రైతులు చెప్పుకునేందుకు టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ వీ.పీ.గౌతమ్ తెలిపారు. కలెక్టరేట్‌లో బుధవారం ఆయన అధికారులతో సమావేశమై మాట్లాడుతూ రైతులు తమ సమస్యలను చెప్పుకునేందుకు ఏర్పాటుచేసిన టోల్ ఫ్రీ నంబర్లపై 1077, 9063211298 విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కాంటా, తరలింపు ఆలస్యం కాకుండా పర్యవేక్షించాలని తెలిపారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ ఎస్.మధుసూదన్, డీసీఓ విజయకుమారి, డీఆర్డీఓ విద్యాచందన, ఆర్టీఓ టి.కిషన్‌రావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ సోములు, సహాయ మేనేజర్ నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

పనుల్లో వేగం పెంచాలి

జిల్లాలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. కలెక్టరేట్‌లో ఆయన అధికారులతో సమావేశమై నిర్మాణ పనులపై సూచనలు చేశారు. అలాగే, పలు అభివృద్ధి పనుల పురోగతిపై కూడా ఆయన సమీక్షించారు. ఈసమావేశంలో డీఆర్వో శిరీష, వివిధ శాఖల అధికారులు సుదర్శన్ రావు, శ్రీనివాస్, చంద్రమౌళి, శ్యాంప్రసాద్, తానాజీ పాల్గొన్నారు. ఇక కలెక్టర్ గౌతమ్‌ను ట్రెయినీ కలెక్టర్లు రాధి కాగుప్తా, పి.గౌతమి, పింకేష్ కుమార్, లలిత్‌కుమార్, శివేంద్ర ప్రతాప్, సంచిత్ మర్యాదపూర్వకంగా కలిశారు.

‘పది’లో ప్రైవేట్ పాఠశాలల ప్రతిభ

ఎస్సెస్సీ పరీక్ష ఫలితాలు బుధవారం వెల్లడయ్యాయి. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 10జీపీఏతో మెరిశారు. ఆయా పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు 10జీపీఏ సాధించిన వారితో పాటు మిగతా విద్యార్థులను అభినందించి వివరాలను వెల్లడించారు. – ఖమ్మంసహకారనగర్

న్యూవిజన్..



సత్తా చాటిన విద్యార్థులతో యాజమాన్యం

ఎస్సెస్సీలో జిల్లాలో అత్యధిక గ్రేడ్లు సాధించిన విద్యాసంస్థగా న్యూవిజన్ నిలిచిందని చైర్మన్ సీహెచ్‌జీకే.ప్రసాద్ తెలిపారు. 10జీపీఏ 34మంది విద్యార్థులు సాధించగా నూరు శాతం ఫలితాలు నమోదయ్యాయన్నారు. విద్యాసంస్థల డైరెక్టర్లు సీహెచ్.గోపీచంద్, సీహెచ్.కార్తీక్, ప్రిన్సిపాల్ ఎం.డీ.అబాద్ అలీ, మైఖేల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రెజొనెన్స్ శ్రీనగర్..



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ పదో తరగతి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచి 10 జీపీఏతో విజయకేతనం ఎగురవేశారని డైరెక్టర్లు కొండా శ్రీధర్‌రావు, కొండా కృష్ణవేణి తెలిపారు. ఎన్.వర్షిని 10 జీపీఏ, మిగతా వారు ఉత్తమ గ్రేడ్ సాధించగా డైరెక్టర్లతో పాటు ప్రిన్సిపాల్ ఎం.ప్రసన్నరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

సర్వజ్ఞ..



విజయచిహ్నం చూపిస్తున్న యాజమాన్యం, విద్యార్థులు

ఎస్సెస్సీలో సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపర్చారని డైరెక్టర్లు ఆర్.వీ.నాగేంద్రకుమార్, కె.నీలిమ తెలిపారు. వి.గ్రీష్మ శివాని 10 జీపీఏ సాధించగా, దారా కార్తీక, బైరెడ్డి యశశ్రీ, రాగి సిరి, పగడాల కీర్తిక 9.8, తాళ్లూరి అన్విత, తెండెం సాత్విక్, సహస్ర 9.7, కె.స్ఫూర్తికీర్తన, ఎం.రాహుల్, వి.కల్యాణ్ 9.5 జీపీ సాధించారని తెలిపారు.

రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్..



విజయకేతనం చూపిస్తున్న విద్యార్థులు, యాజమాన్యం

రెజొనెన్స్ ఇన్ఫో స్కూల్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారని డైరెక్టర్లు ఆర్.వీ.నాగేంద్రకుమార్, కె.శ్రీధర్, నీలిమ తెలిపారు. బెల్లం దీపక్ 10 జీపీఏ సాధించగా, ఐదుగురు 9.8తో పాటు 38 మంది తొమ్మిది పైగా జీపీఏ సాధించగా 100 శాతం ఫలితాలు నమోదయ్యాయన్నారు. డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు బేగ్, గోపాలకృష్ణ అభినందించారు.

మధు విద్యాలయం...



విద్యార్థులతో యాజమాన్యం, ఉపాధ్యాయులు

వైరా: వైరాలోని మధు విద్యాలయం విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని చైర్మన్ మల్లెంపాటి వీరభద్రరావు, కరస్పాండెంట్ రంజిత్‌కుమార్ తెలిపారు, షేక్ జతిన్, డి.ప్రణతి, బి.సంహితలు 10 జీపీఏ సాధించగా, ఆరుగురు 9.8, నలుగురు 9.7 జీపీఏతో పాటు 60 శాతం విద్యార్థులు 9జీపీఏకు పైగా సాధించడంతో చైర్మన్, కరస్పాండెంట్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

త్రివేణి..



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

తమ విద్యార్థులు ఇద్దరిలో ఒకరు 9 జీపీఏ సాధించారని, 10/10జీపీఏ 11మంది సాధించారని త్రివేణి, కృష్ణవేణి విద్యాసంస్థల అధిపతులు గొల్లపుడి వీరేంద్రచౌదరి, యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈకార్యక్రమంలో సీఆర్వో మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్‌తో పాటు అశోక్, చార్లెస్, సందీప్ పాల్గొన్నారు.

హార్వెస్ట్..



విద్యార్థులతో పాఠశాల యాజమాన్యం

తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని హార్వెస్ట్ కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్.పార్వతీరెడ్డి తెలిపారు. ఈ.అశ్విత 10 జీపీఏ, రేవల్య, అజ్మీరా, కుందన 9.8, అభిషేక్, సాయి అన్షిక్, తులసి ప్రియచరణ్, బి.ప్రణీత, చరణ్, సాయినేహ, ఆదిత్య, ఉదయ్ 9.7 జీపీఏ, 44 మంది 9 జీపీఏకు పైగా పొందారని వెల్లడించారు.

శ్రీచైతన్య..



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్, తదితరులు

ఎస్సెస్సీ ఫలితాల్లో తమ విద్యార్థులు ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారని శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య తెలిపారు. 408మంది విద్యార్థులు 10జీపీఏ సాధించగా, 809మంది 9.8జీపీఏ, 9.6జీపీఏకుపైగా 1,524 మంది, 9జీపీఏకుపైగా 2,670మంది విద్యార్థులు సాధించారని వివరించారు.



టైనీటాట్స్..



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

పదో తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో టైనిటాట్స్ హైస్కూల్ విద్యార్థులు వియయపరంపర కొనసాగించారని కరస్పాండెంట్ శెట్టి భాస్కర్ తెలిపారు. టి.కృష్ణబాబు 10 జీపీఏ , ఏ.సుజిత 9.5 సాధించగా, 9 జీపీఏకు పైగా పైగా పలువురు సాధించారని ఆయన వెల్లడించారు.

లిటిల్ ఇండియన్స్..



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

తమ విద్యార్థులు విజయదుందుభి మోగించారని లిటిల్ ఇండియన్స్ హైస్కూల్ యాజమాన్యం పి.జ్యోత్స్న శంకర్ తెలిపారు. విద్యార్థులు బి.హారిక, వి.దీక్షిత, ఎస్.లహరి సంతోషి 10 జీపీఏ సాధించగా, మిగతా విద్యార్థులు ఉత్తమ జీపీఏ సాధించారన్నారు. వీరితో పాటు ఇంటర్‌లో 992మార్కులు సాధించిన పూర్వ విద్యార్థి గాయత్రి గ్రీష్మిని యజమాన్యం, హెచ్ఎం శ్రీనివాస్ అభినందించారు.

బ్లోసమ్స్ హైస్కూల్..



విజయకేతనం చూపిస్తున్న విద్యార్థులు, యాజమాన్యం

పది ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యధిక గ్రేడ్లు సాధించారని బ్లోసమ్స్ హైస్కూల్ కరస్పాండెంట్ నలజాల రుక్మిణి తెలిపారు. సీహెచ్.ఆశ్రిత 10 జీపీఏ, ఎం.అక్షర సాత్విక 9.8, ఏ.నవ్యశ్రీ 9.3, కె.దీపక్, ఎం.రాంచరణ్, ఎం.కృష్ణవెంకట్ సాయి 9.2 జీపీఏ సాధించగా కరస్పాండెంట్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.



విద్యార్థులతో న్యూఇరా యాజమాన్యం



విద్యార్థులతో వాణి వివేకానంద యాజమాన్యం



అభినందిస్తున్న ఆక్స్‌ఫర్డ్ కరస్పాండెంట్



విద్యార్థులతో గీతాంజలి యాజమాన్యం



అభినందిస్తున్న మిలీనియం యాజమాన్యం



విద్యార్థులతో విన్‌ఫీల్డ్ యాజమాన్యం

న్యూఇరా: పదోతరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు విజయదుందుభి మోగించారని న్యూ ఇరా చైర్మన్ ఐ.వీ.రమణారావు, డైరెక్టర్ పి.భూమేశ్వరరావు తెలిపారు. ఓ విద్యార్థి 10జీపీఏ సాధించగా, నలుగురు 9.8 జీపీఏ, 20మంది 9.8జీపీఏకుపైగా సాధించారని వెల్లడించారు.

వాణి వివేకానంద: వైరాలోని వాణి వివేకానంద పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత నమోదైందని కరస్పాడెంట్ చుండూరి కోటేశ్వరరావు తెలిపారు. బి.వెన్నెల, రేచర్ల వర్ష 10 జీపీఏ, కొల్లా రాజ్యలక్ష్మి, హరి లిఖిత్ 9.8 జీపీఏతో పాటు 50 శాతం మంది 9జీపీఏకు పైగా సాధించారని కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ చుండూరి వాణి తెలిపారు.

ఆక్స్‌ఫర్డ్: ఎస్సెస్సీ ఫలితాల్లో తమ విద్యార్థులు సత్తా చాటారని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్ కరస్పాండెంట్ జాఫర్ మతిన్ తెలిపారు. నవనీత్ నవందర్, జె.షాలిని 10జీపీఏతో పాటు 33మంది విద్యార్థులు 9జీపీఏకు పైగా సాధించారన్నారు.

గీతాంజలి: శ్రీనివాసనగర్‌లోని గీతాంజలి పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని కరస్పాండెంట్ టీ.వీ.అప్పారావు, డైరెక్టర్లు టి.పద్మ, టి.అరుణ్ తెలిపారు. డి.స్నేహ 10 జీపీఏ సాధించగా 9 నుంచి 10 జీపీఏలోపు 16 మంది విద్యార్థులు సాధించారని పేర్కొన్నారు.

మిలీనియం: మిలీనియం హైస్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని యజమాన్యం ఎం.డీ.జాహెద్ అలీ, ఎం.డీ.బషీర్ అలీ తెలిపారు. పలువురు 9.5జీపీఏతో పాటు సాధించగా అనేక మంది అత్యుత్తమ జీపీఏ సాధించారన్నారు.

విన్‌ఫీల్డ్: తమ విద్యార్థులు ప్రతిభ కనబర్చారని విన్‌ఫీల్డ్ యజమాన్యం గద్దె పుల్లారావు, మన్నె కిషోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్ తెలిపారు. మన్నె యస్మిత చౌదరి, అంబటి జ్యోత్స్న, జి.గీష 10జీపీఏ సాధించారని వెల్లడించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

HOUSE FOR SALE

- తల్లాడలో మెయిన్‌రోడ్‌కు దగ్గరలో 400 గజములలో కొత్తగా నిర్మించిన ఇల్లు (2 BHK) 30 లక్షలకు అమ్మకమునకు కలదు. ఓన్లీ ఓనర్. సంప్ర. 9059006969. [M-1190747]

Services

BUSINESS OFFER

- ద్వారకా ఎంటర్‌ప్రైజెస్: పేపర్ ప్లేట్స్ & LED మెషిన్స్ పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు 100% తిరిగి కొనుగోలు ఒప్పందం, ఫోన్: 9310515624, 8800496710 [DA-36266]

GOLD FINANCE

- బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-781970]
- బంగారం బ్యాంకులలో, ఇతర సంస్థలలో ఉన్నవి ఈ రోజు ఆన్‌లైన్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్. (100% జెన్యూన్) సంప్ర: ✆ 94594 53338 [B-125]

OLD AGE HOME

- మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296/7981467036/6281127224. [H-781615]

Wanted

- ప్రముఖ టూవీలర్ షోరూమ్ పాల్వంచలో పని చేయుటకు సేల్స్ మేనేజర్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు మెకానిక్స్ కావలెను. జీ: 6-10 వేలు, ఇంటర్వ్యూ: 13/5 (శనివారం) 9885426363. [M-1190693]
- శ్రీశ్రీశ్రీ హీరో షోరూంలో పని చేయుటకు 1) స్పేర్ పార్ట్స్ పర్యవేక్షణ కొరకు, 2) కార్ డ్రైవర్, 3) వర్క్ షాప్‌లో హెల్పర్స్-2 కావలెను. వైరా రోడ్, ఖమ్మం. 93983 94032. [M-1190748]
- మా మార్ట్స్ యొక్క వర్క్ చేయుటకు (ఇంట్లో ఉండి) Massages పంపుటకు అర్జెంటుగా స్త్రీలు కావలెను. సంప్ర॥ 8341242580. [W-785554]
- లేపాక్షి హెల్త్‌కేర్ హైదరాబాద్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K ఏజెంట్ కమీషన్ 6K. ఫోన్: 9640400073. [HA-148]
- వరంగల్‌లోని చికెన్ సెంటర్‌లో పనిచేయుటకు అనుభవంగల వర్కర్స్ కావలెను. జీతం: 21000+రూం+ భోజనం ఫ్రీ. సెల్: 6281342090, 9949857816 [WA-6963]
- ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలయును. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786224]

WANTED TEACHERS

- Dedicated and Passionate Candidates can Apply for the Following Posts. Academic : Principal, Pre-Primary, Primary (All Subjects), High School (All Subjects), PET, Computer, వంట మనుషులు, డ్రైవర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. New Victory Talent School, Guttala Bazar, Khammam-03, Cell : 95539 97127, 98851 13327. [M-1190692]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్

వివరాలకు :

ఖమ్మం	9010299957
	9705444182
కొత్తగూడెం	9010223783
పాల్వంచ	9705444183
భద్రాచలం	9951602914

క్లుప్తంగా...

అకాల వర్షాలతో పంట నష్టం

- రైతు ఆత్మహత్య


రాజు (ఫైల్)

టేకుమట్ల(రేగొండ): అకాల వర్షాలతో పంట నష్టం, అప్పుల బాధ తాళలేక ఒక రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగిరి గ్రామంలో బుధవారం జరిగిన ఈ సంఘటనపై పోలీసులు అందించిన వివరాలివి. తిరుమలగిరి గ్రామానికి చెందిన రైతు సుంకరి రాజు (35) తనకున్న రెండెకరాల భూమిలో వ్యవసాయం చేసుకుంటున్నాడు. ఈ ఏడాది మిర్చి తోట వేయగా అకాల వర్షాలకు పంట దెబ్బ తింది. పంట కోసం చేసిన అప్పులు తాళలేక మంగళవారం తన ఇంట్లో ఉరి వేసుకుని మృతి చెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

ఉపాధికి రక్షణ కవచం!

ఏపీలోని పాల సముద్రం వద్ద బీఈఎల్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ కాంప్లెక్స్

- 914 ఎకరాల్లో ఐదు దశల్లో నిర్మాణం
- రాడార్లు, మిస్సైల్, సబ్‌మెరైన్ పరికరాల తయారీ, టెస్టింగ్
- తొలి దశలో రూ.384 కోట్లతో యూనిట్
- స్థానిక యువతకు భారీగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు
- ఎంఓయూతో చేతులు దులిపేసుకున్న గత సర్కారు
- పట్టుబట్టి పరిశ్రమ ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకున్న ప్రస్తుత ప్రభుత్వం



సాక్షి, అమరావతి : పారిశ్రామికంగా ఆంధ్రప్రదేశ్ శరవేగంగా అడుగులు ముందుకు వేస్తోంది. ఓ వైపు పోర్టులు, ఫిషింగ్ హార్బర్లు.. మరో వైపు సెజ్ (స్పెషల్ ఎకనామిక్ జోన్)లు, వాటిలో భారీ పరిశ్రమల ఏర్పాటుతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వీటికి అనుబంధంగా ఏర్పాటయ్యే పరిశ్రమల ద్వారా లక్షల సంఖ్యలో యువతకు ఉపాధి మార్గాలు చేరువ కానున్నాయి. ఈ నేపథ్యంలో సత్యసాయి జిల్లా పాల సముద్రం వద్ద 914 ఎకరాల్లో కేంద్ర ప్రభుత్వ రక్షణ రంగానికి చెందిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్) ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ కాంప్లెక్స్ పనులు వేగం అందుకున్నాయి. ఐదు దశల్లో ఈ యూనిట్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే తొలి దశలో రూ.384 కోట్లతో అభివృద్ధికి బోర్డు ఆమోదం తెలిపింది. త్వరలో జరిగే బోర్డు సమావేశంలో మిగిలిన దశలకు సంబంధించి ఆమోదం లభించనుందని బీఈఎల్ అధికారులు తెలిపారు. ఈ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ కాంప్లెక్స్‌లో రాడార్, మిస్సైల్, సబ్‌మెరైన్లకు సంబంధించిన పరికరాలను అభివృద్ధి చేయడమే కాకుండా వీటిని పరీక్షించేలా టెస్టింగ్ సెంటర్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. తొలి దశకు సంబంధించి క్షిపణుల అసెంబ్లింగ్, ఇంటిగ్రేషన్, టెస్టింగ్ కార్యకలాపాలకు అవసరమైన మౌలిక వసతులను రూ.148 కోట్లతో అభివృద్ధి చేయడానికి ఆసక్తిగల సంస్థల నుంచి బిడ్లను ఆహ్వానించింది.

డిఫెన్స్ హబ్‌గా ఏపీ

దేశ రక్షణ అవసరాల తయారీ హబ్‌గా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు ఏపీఐఐసీ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. ఇప్పటికే కేంద్ర రక్షణ సంస్థ 914 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ కాంప్లెక్స్ అభివృద్ధి చేస్తుండగా ఏపీఐఐసీ కూడా 1,200 ఎకరాల్లో ఏపీ ఎయిరో స్పేస్ అండ్ డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ (ఏపీ-ఏడీఈ) పార్క్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి త్వరలో జరిగే ఏపీఐఐసీ బోర్డు సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నామని చెప్పారు. ఈ రెండు ప్రాజెక్టుల రాకతో శ్రీ సత్యసాయి జిల్లాతోపాటు రాష్ట్రం రక్షణ రంగ ఉత్పత్తులకు తయారీ కేంద్రంగా తయారవుతుందన్నారు. ఈ రెండు ప్రాజెక్టుల రాకతో ప్రత్యక్షంగా 2,800 మందికి, పరోక్షంగా 8,000 మంది వరకు ఉపాధి లభిస్తుంది. యాంకర్ యూనిట్‌గా బీఈఎల్ భారీ ప్రాజెక్టును చేపడుతుండటంతో అనేక అనుబంధ కంపెనీలు, ఎంఎస్ఎంఈలు ఏర్పాటు కానున్నాయి.

చకచకా అనుమతులు

గత ప్రభుత్వ అసమర్థ నిర్వాకానికి బీఈఎల్ ప్రాజెక్టు ఒక ఉదాహరణ. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన క్షిపణులు, ఇతర రక్షణ రంగ ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను రాష్ట్రంలో ఏర్పాటు చేయడానికి 2016లోనే బీఈఎల్ ముందుకు రాగా, రాష్ట్ర ప్రభుత్వ అలసత్వంతో ఆ ప్రాజెక్టు ఆగిపోయింది. భూమి కన్వర్షన్, పర్యావరణ అనుమతులు తేవడంలో అప్పటి ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించడంతో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ ప్రాజెక్టుపై దృష్టి సారించి, త్వరితగతిన అనుమతులు వచ్చేలా చర్యలు చేపట్టారు.

నీకు మైండ్ ఉందా.. నువ్వు నోర్మూసుకో

- ఎమ్మెల్యే పొదెం వీరయ్య వర్సెస్ విప్ రేగా కాంతారావు
- మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమక్షాన తీవ్రవాగ్వాదం
- రాయలేని భాషలో తిట్లదండకం
- ఒకరిపైకి మరొకరు దూసుకొచ్చిన వైనం


ఒకరిపైకి ఒకరు దూసుకొస్తున్న విప్ కాంతారావు, ఎమ్మెల్యే వీరయ్య

దుమ్ముగూడెం: తునికాకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. మాటామాటా పెరిగి ఒకరిపైకి ఒకరు దూసుకురావడంతో పాటు గల్లాలు పట్టుకునేందుకు రెడీ అయ్యారు. పరిస్థితి చేయిదాటుతుండటంతో అక్కడే ఉన్న కలెక్టర్, ఎస్పీ, అటవీ అధికారులు సర్దిచెప్పారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం ములకపాడులో బుధవారం తునికాకు బోనస్ చెక్కుల పంపిణీకి సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, విప్ కాంతారావు, ఎమ్మెల్యే వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ మూడో సారి కూడా కేసీఆర్ సీఎం అవుతారని, రాబోయే ఎన్నికల్లో భద్రాచలం నుంచి గెలిచేది బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థేనంటూ తన ప్రసంగం కొనసాగించారు. దీనికి వేదికపై ఉన్న భద్రాచలం ఎమ్మెల్యే వీరయ్య(కాంగ్రెస్) జోక్యం చేసుకుని ఇది ప్రభుత్వ కార్యక్రమమని..ఇక్కడ రాజకీయాలెందుకంటూ అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే కాంతారావు మరింత దూకుడుగా ప్రసంగం కొనసాగిస్తూ ప్రతిపక్షాలనుద్దేశించి కొన్ని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ప్రసంగం ముగించి తన సీట్లో కూర్చునే సమయంలోనూ ప్రభుత్వ పథకాల గురించి చెబుతుంటే బాధెందుకు అంటూ పొదెంను ఉద్దేశించి అన్నారు. ఇందుకు వీరయ్య 'నువ్వు నా నియోజకవర్గానికి వచ్చి ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే కుదరదంటూ' హెచ్చు స్వరంతో బదులిచ్చారు. దీంతో నువ్వెంత అంటే నువ్వెంత అంటూ ఒకరితో ఒకరు వాగ్వాదానికి దిగారు. ఈ క్రమంలో నీకు మైండ్ ఉందా అంటూ పొదెం అనగా.. నువ్వు నోర్మూసుకో అంటూ విప్ అన్నారు. ఇలా అభ్యంతరకమైన పదాలతో దూషించుకుంటూనే ఒకరిపై ఒకరు దూసుకొచ్చారు. వేదికపై ప్రసంగించేందుకు సిద్ధమైన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నిశ్చేష్టుడై చూస్తుండిపోయారు. ఇద్దరూ భౌతికదాడులకు దిగే విధంగా పరిస్థితి నెలకొనడంతో అక్కడే ఉన్న కలెక్టర్ అనుదీప్, పీసీసీఎఫ్ డోబ్రియల్ కల్పించుకుని రేగా చేయి పట్టుకుని వెనక్కి తీసుకెళ్లి కూర్చోబెట్టగా ఎస్పీ వినీత్ ఎమ్మెల్యే పొదెంను సముదాయించడంతో గొడవ సద్దుమణిగింది.

గుడాటిపల్లి నిర్వాసితుల ఇళ్ల కూల్చివేత

బలవంతంగా ఖాళీ చేయిస్తున్నారని ఆరోపణ


గుడాటిపల్లిలో ఇళ్లను ఖాళీ చేసి సామాన్ల తరలింపు

అక్కన్నపేట (హుస్నాబాద్): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం గుడాటిపల్లి వద్ద నిర్మిస్తున్న గౌరవెల్లి జలాశయం పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఇళ్లు ఖాళీ చేయాలని రెండు రోజులుగా గుడాటిపల్లి వాసులకు రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. జలాశయంలో మొత్తం 687 ఇళ్లు ముంపునకు గురికాగా, నిర్వాసితులు ఇప్పటికే 655 ఇళ్లు ఖాళీ చేశారు. మరో 32 ఇళ్లలో బుధవారం సాయంత్రం 26 ఇళ్లను పోలీసుల పహారా మధ్య రెవెన్యూ అధికారులు కూల్చివేసి నిర్వాసితులను తరలించారు. రాత్రి మిగిలిన మొత్తం ఇళ్లను కూల్చేయనున్నారు. పరిహారం ఇవ్వకుండా బలవంతంగా ఇళ్లు ఖాళీ చేయిస్తున్నారని నిర్వాసితులు ఆరోపించారు. గ్రామస్తులను భయపెట్టి ఇళ్లను కూల్చుతున్నారని సర్పంచ్ బద్దం రాజిరెడ్డి ఆరోపించారు.

భూ నిర్వాసితుడి ఆత్మహత్యాయత్నం

గుడాటిపల్లి గ్రామానికి చెందిన భూ నిర్వాసితుడు బద్దం మల్లారెడ్డి బుధవారం సాయంత్రం డీజిల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేయగా.. పోలీసులు అడ్డుకున్నారు. నిర్వాసితుడైన మల్లారెడ్డి తల్లికి ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజ్ కింద పరిహారం, మల్లారెడ్డికి 20 గుంటల భూమికి పరిహారం రావల్సి ఉంది. మనస్తాపానికి గురైన మల్లారెడ్డి.. పరిహారం చెల్లించకుండా ఇళ్లు ఖాళీ చేయడం ఏమిటని పోలీసులను ప్రశ్నిస్తూ ఒంటిపై డీజిల్ పోసుకున్నాడు. దీంతో పోలీసులు నిర్వాసితుడిని స్నానం చేయించి తొలుత పోలీస్‌స్టేషన్‌కు.. అనంతరం ఇంటికి పంపించారు.

జగిత్యాల జిల్లాలో హైకోర్టు న్యాయమూర్తుల పర్యటన


హైకోర్టు న్యాయమూర్తి ఈవీ.వేణుగోపాల్ నివాసంలో హైకోర్టు న్యాయమూర్తులు, జిల్లా జడ్జి, కలెక్టర్, సీపీ

బీరప్ప ఉత్సవాలకు హాజరు
కొండగట్టు అంజన్న సన్నిధిలో పూజలు

జగిత్యాలజోన్/కరీంనగర్ క్రైం: హైకోర్టుకు చెందిన 13 మంది న్యాయమూర్తులు బుధవారం జిల్లాలో పర్యటించారు. జస్టిస్ కె.లక్ష్మణ్, జస్టిస్ పి.శ్రీసుధ, జస్టిస్ ఎం.లక్ష్మణ్, జస్టిస్ ఎన్.తుకారాంజీ, జస్టిస్ పి.మాధవీదేవి, జస్టిస్ సూరపల్లి నంద, జస్టిస్ అనుపమ చక్రవర్తి(అడ్మినిస్ట్రేటివ్ జడ్జి), జస్టిస్ ఎ.సంతోష్‌రెడ్డి, జస్టిస్ ఈవీ వేణుగోపాల్, జస్టిస్ కె.శరత్, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు, జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు, జస్టిస్ శ్రవణ్‌కుమార్ తదితరులు తొలుత హైదరాబాద్ నుంచి ప్రత్యేక ఎస్కార్ట్‌తో కొండగట్టు చేరుకున్నారు. అంజన్నను దర్శించుకుని కాసేపు ఆలయ అతిథి గృహంలో సేదతీరారు. ఆ సమయంలో జగిత్యాల బార్ అసోసియేషన్ సభ్యులు వారిని పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. అనంతరం హైకోర్టు న్యాయమూర్తి పుల్ల కార్తీక్ ఆహ్వానం మేరకు జగిత్యాలలో జరిగిన బీరప్ప ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి నీలిమ, సబ్ జడ్జి ప్రసాద్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనిజ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కాటిపల్లి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి చీటి రామకృష్ణారావు, కోశాధికారి కట్కం చంద్రమోహన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. అక్కడ్నుంచి హైకోర్టు న్యాయమూర్తులు కరీంనగర్‌లోని హైకోర్టు జడ్జి ఈవీ వేణుగోపాల్ నివాసానికి చేరుకున్నారు. అక్కడ వీరికి జిల్లా జడ్జి బి.ప్రతిమ, కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్, సీపీ ఎల్.సుబ్బారాయుడు ఘన స్వాగతం పలికారు.

ధాన్యానికి నిప్పు పెట్టి హైవేపై రైతుల నిరసన


జాతీయ రహదారిపై నిరసన తెలుపుతున్న రైతులు

స్టేషన్‌ఘన్‌పూర్: రైస్‌మిల్లర్లు, అధికారులు కుమ్మక్కై తమ జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆరోపిస్తూ జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్‌లో వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారిపై బుధవారం రైతులు ధాన్యం బస్తాలకు నిప్పు పెట్టి నిరసన తెలిపారు. ప్రభుత్వానికి, మిల్లర్లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులు నీల గట్టయ్య, గాండ్ల రాజు, గాండ్ల శోభన్‌బాబు తదితరులు విలేకరులతో మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రంలో రోజూ హమాలీలు బస్తాకు 41 కిలోల 300 గ్రాములు కాంటా వేస్తున్నారని తెలిపారు. ధాన్యం నాణ్యత లేదనే సాకుతో మిల్లర్లు బస్తాలో 42 కిలోలే పెట్టాలని కొర్రీలు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూడు రోజులుగా ఘన్‌పూర్ ఐకేపీ సెంటర్‌లో కొనుగోళ్లు కావడంలేదని, తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెబుతుండగా మిల్లర్లు,అధికారులు కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ధర్నాకు వైఎస్సార్‌టీపీ జిల్లా నాయకుడు ఊరడి శ్రీనివాస్ హాజరై మద్దతు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని రైతులకు నచ్చజెప్పి రాస్తారోకోను విరమింపచేశారు.

జిల్లా వార్తలు

కేసుల నమోదులో తాత్సారం చేయొద్దు

మధిర/ఎర్రుపాలెం: కేసుల నమోదు విషయంలో తాత్సారం చేయకుండా పోలీసు వ్యవస్థపై ప్రజల్లో మరింత నమ్మకం పెంచాలని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్ సూచించారు. ఎర్రుపాలెం పోలీస్‌స్టేషన్‌ను బుధవారం తనిఖీ చేసిన ఆయన వాహనాల షెడ్డు, ప్రహరీని పరిశీలించారు. అలాగే, మధిర మండలం ఖాజీపురం వద్ద మధిర రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాన్ని సీపీ పరిశీలించారు. ఏసీపీ రెహమాన్, సీఐ ఓ.మురళీ, ఎస్సైలు ఎం.సురేష్, కె.శ్రీధర్ పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

కారేపల్లి: ఇంటర్ ఫెయిల్ అయ్యాననే మనస్తాపంతో ఓ విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడింది. కారేపల్లి మండలం సూర్యతండాకు చెందిన అజ్మీరా బాన్‌సింగ్ కుమార్తె స్పందన(16) సీఈసీ మొదటి సంవత్సరంలో ఫెయిల్ అయింది. దీంతో మంగళవారం సాయంత్రం ఎలకల మందు తాగడమే కాక బీపీ టాబ్లెట్లు అధిక మోతాదులో మింగడంతో ఖమ్మం ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందింది.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

బోనకల్: మండలంలోని రావినూతల వద్ద పెట్రోల్ బంక్ సమీపాన బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా ఒకరికి గాయాలయ్యాయి. వైరా హనుమాన్ కాలనీకి చెందిన దేవ్వళ్ల వెంకటసైదులుకృష్ణ(35) జగ్గయ్యపేట మండలం దొండపాడులో ఉంటున్నాడు. తన తల్లిని చూ సేందుకు వైరా వచ్చిన ఆయన తోడల్లుడు వెంకటేశ్వర్లుతో కలిసి దొండపాడుకు బైక్‌పై బయలుదేరాడు. ఈక్రమంలో బోనకల్ నుంచి వైరా వైపునకు వెళ్తున్న ఆటో లారీని ఓవర్‌టేక్ చేస్తూ వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో వెంకటసైదులుకృష్ణ, ఆటోలో ఉన్న పాలడుగుకు చెందిన వంట మాస్టర్ పఠాన్‌బాబు సాహెబ్(68) అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే, వెంకటేశ్వర్లుకు స్వల్ప గాయాలయ్యాయి.

కారేపల్లి మండలంలో ఒకరు..

కారేపల్లి: రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. మండలంలోని సీతారాంపురానికి చెందిన మూడ్ కిషన్ (45) ద్విచక్రవాహనంపై తన ఇంటి నుంచి నుంచి ఖమ్మం-ఇల్లెందు ప్రధాన రహదారి పైకి వచ్చే క్రమంలో అదే గ్రామానికి చెందిన పూనెం నవీన్ సీతారాంపురం గ్రామంలోకి వస్తున్న క్రమంలో ఢీకొన్నారు. ఈ ఘటనలో కిషన్‌కు తలకు తీవ్ర గాయం కావటంతో ఇల్లెందుకు అక్కడి నుంచి ఖమ్మం తరలించి చికిత్స చేయిస్తుండగా మృతి చెందాడని ఎస్సై రామారావు తెలిపారు.

బీఆర్ఎస్ పాలనలో రైతుల కన్నీళ్లు..

- హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్
- ఖమ్మం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు పరిశీలన


గోల్‌తండాలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్, నాయకులు

తిరుమలాయపాలెం/కూసుమంచి/నేలకొండపల్లి: వడగండ్ల వానలు, అకాల వర్షాలతో వరి పంట పూర్తిగా నేలమట్టమై తీవ్ర నష్టం జరగగా... మిగిలిన పంటను అష్టకష్టాలకోర్చి కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే నెల గడిచినా కాంటా వేయడం లేదని హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో రైతులకు కన్నీళ్లు, కష్టాలే తప్ప ఏ మాత్రం లాభం జరగడం లేదని మండిపడ్డారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం, కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో బీజేపీ నేతలతో కలిసి పర్యటించిన ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతును రాజుగా చేస్తున్నామని ఇతర రాష్ట్రాల్లో గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్‌కు తెలంగాణలో రైతుల గోస కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు కుటుంబాలతో జాగారం చేస్తుండగా ఆత్మీయ సమ్మేళనాల పేరుతో మంత్రులు, ఎమ్మెల్యేలు దావత్ చేసుకుంటున్నారని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నేతృత్వాన రైతుల కష్టాలను తెలుసుకునేందుకు వస్తున్నారనే సమాచారంతో అధికారులు హడావిడిగా బస్తాలు ఇచ్చి కాంటాలు వేస్తున్నారని తెలిపారు. రైతు బంధు పేరిట ఎకరాకు రూ.5వేలు ఇస్తున్నా రూ.10వేల నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు ధాన్యం అమ్ముకునేందుకు తాము పడుతున్న కష్టాలను ఈటల ఎదుట ఏకరువు పెట్టారు. కాగా, కూసుమంచిలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె శిబిరాన్ని ఈటల సందర్శించి మాట్లాడారు. ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవడం, మాట ఇచ్చి తప్పడం కేసీఆర్‌కు అలవాటేనని ఆరోపించారు. ఉద్యోగుల విషయంలో పెద్దన్న పాత్ర పోషించాల్సిన టీఎన్జీఓ సంఘాలు సమ్మెపై స్పందించకపోవటం శోచనీయమన్నారు. ఈకార్యక్రమాల్లో బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, నాయకులు మేక సంతోష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల బాధలు పట్టని రాష్ట్రప్రభుత్వం

మాజీ మంత్రులు రవీంద్రనాయక్, విజయరామారావు


సత్తుపల్లి ఎన్టీఆర్ నగర్ వాసులతో మాట్లాడుతున్న బీజేపీ బృందం

సత్తుపల్లి: ట్రిబునల్ కోర్టు తీర్పు చెప్పినా సీఎం కేసీఆర్ సలహాతోనే అధికారులు సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజలను పట్టించుకోవడం లేదని, ప్రజల బాధలు తీర్చలేని కేసీఆర్‌కు బుద్ధి చెబితేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని మాజీ మంత్రులు రవీంద్ర నాయక్, కె.విజయరామారావు అన్నారు. సత్తుపల్లి ఎన్టీఆర్ నగర్‌లో సింగరేణి ప్రభావిత ప్రాంతాల్లో బుధవారం వారు మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్, బీజేపీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావుతో కలిసి పర్యటించారు. ప్రజలు ఏమైపోయినా పర్వాలేదు, తమకు లాభం వస్తే చాలు అన్న రీతితో కేసీఆర్ వ్యవహరిస్తుండడంతో ఈ పరిస్థితి దాపురించిందని ఆరోపించారు. నాయకులు దేవకి వాసుదేవరావు, ఉడతనేని అప్పారావు, భాస్కర్ల వీరంరాజు, శ్యాంసుందర్ నాయక్, నాగస్వామి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గద్దె దించే సమయం ఆసన్నమైంది...

ఖమ్మం మామిళ్లగూడెం: సీఎం కేసీఆర్‌ను గద్దెదించే సమయం ఆసన్నమైందని మాజీ మంత్రి విజయ రామారావు అన్నారు. ఖమ్మంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణతో కలిసి ఆయన మాట్లాడారు. నాడు బీజేపీ సహకరించకపోతే తెలంగాణ రాష్ట్రం వచ్చేదికాదన్నారు. మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్, కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డితో పాటు కె.రమేష్, రుద్ర ప్రదీప్, నున్నా రవికుమార్, మంద సరస్వతి, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

యూత్ డిక్లరేషన్‌తో తీరనున్న ప్రజల ఆకాంక్ష


సమావేశంలో మాట్లాడుతున్న పువ్వాళ్ల దుర్గాప్రసాద్

ఖమ్మంసహకారనగర్/ఖమ్మం అర్బన్: సరూర్‌నగర్ సభలో ఏఐసీసీ అగ్రనేత ప్రియాంకగాంధీ ప్రవేశపెట్టిన యూత్ డిక్లరేషన్‌తో తెలంగాణ ప్రజల అసలైన ఆకాంక్ష నెరవేరుతుందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ అన్నారు. ఖమ్మంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహమ్మద్ జావేద్, యడ్లపల్లి సంతోష్, బొడ్డు బొందయ్య, ముజాహిద్ పాల్గొన్నారు. కాగా, కాంగ్రెస్ కార్యకర్త బజ్జూరి బ్రహ్మయ్య కుటుంబానికి రూ.2లక్షల చెక్కును జావేద్ అందజేశారు.

రైల్వేలైన్ అలైన్‌మెంట్ మార్చండి

డోర్నకల్-మిర్యాలగూడెం లైన్‌పై కేంద్ర రైల్వే మంత్రికి ఎంపీ నామ లేఖ

ఖమ్మంమయూరిసెంటర్: డోర్నకల్ - మిర్యాలగూడ మధ్య కొత్తగా నిర్మించతలపెట్టిన రైల్వే లైన్ అలైన్‌మెంట్‌ను ప్రజా ప్రయోజనాల రీత్యా మార్చాలని బీఆర్ఎస్ లోక్ సభ పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు కోరారు. బుధవారం ఆయన కేంద్ర రైల్వే మంత్రి, రైల్వే జనరల్ మేనేజర్, ఇతర ఉన్నతాధికారులకు వేర్వేరుగా లేఖలు రాశారు. ఖమ్మం జిల్లాల్లోని ప్రభావిత గ్రామపంచాయతీల నుంచి అందిన తీర్మానాలు, ఆయా గ్రామాల ప్రజల వినతిని పరిగణనలోకి ఈ లేఖలు రాస్తున్నట్లు తెలిపారు. డోర్నకల్ - మిర్యాలగూడ కొత్త రైల్వే లైన్ ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామామాలతోపాటు పొలాలు, ఇళ్లస్థలాలు, ఇళ్లు, విలువైన భూముల మీదుగా వెళ్తుండడంతో ప్రజలు, రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందని తెలిపారు. ఈ లైన్ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్, నేలకొండపల్లి మండలాల్లోని వివిధ గ్రామాల మీదుగా వెళ్లేలా ప్రతిపాదనలు సిద్ధమైన నేపథ్యాన తీవ్ర ప్రభావం చూపుతోందని, భూసేకరణ పరిహారం కూడా ప్రభుత్వంపై భారం పడుతోందని ఎంపీ ఆ లేఖలో పేర్కొన్నారు. లైన్ అలైన్‌మెంట్ మార్చి ప్రత్యామ్నాయాలపై దృష్టి సారించాలని కోరారు. కాగా, తమ సమస్యను కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసికెళ్లిన నామ నాగేశ్వరరావుకు ఖమ్మం రూరల్, నేలకొండపల్లి తదితర మండలాలకు చెందిన ప్రజలు, వివిధ పార్టీల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఖమ్మంమయూరిసెంటర్: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం జూన్, జూలై నెలల్లో చేపట్టే ఆందోళనలకు కార్యకర్తలు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కోరారు. ఖమ్మంలోని సుందరయ్య భవన్‌లో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు బుగ్గవీటి సరళ అధ్యక్షతన జరిగిన పాలేరు నియోజకవర్గస్థాయి సమావేశంలో వీరభద్రం మాట్లాడారు. పాలేరు నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల, ప్రతీ మండలంలో మినీ స్టేడియం, మండల కేంద్రంలో వ్యవసాయ గోదాంలు, ఖమ్మం రూరల్ మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎస్సీ బాలుర, బాలికల వసతి గృహాల ఏర్పాటుతో పాటు అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, భక్త రామదాసు ప్రాజెక్టు జలాలను తిరుమలయపాలెం మండలంలో అన్ని గ్రామాలకు ఇవ్వాలనే డిమాండ్లతో ఆందోళనలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పాలేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేశ్‌తోపాటు షేక్ బషీరుద్దీన్, గుడవర్తి నాగేశ్వరరావు, సుదర్శన్‌రెడ్డి, నంద్ర ప్రసాద్, కొమ్ము శ్రీను, కేవీ రెడ్డి, అంగిరేకుల నర్సయ్య, తాళ్లూరు వెంకటేశ్వర్లు, పొన్నెకంటి సంగయ్య, తమ్మినేని వెంకట్రావు పాల్గొన్నారు.

బీజేపీ విముక్త భారతే లక్ష్యం

కొణిజర్ల: మతోన్మాద బీజేపీని వచ్చే ఎన్నికల్లో ఓడించి బీజేపీ విముక్త భారత్‌ను నెలకొల్పడమే కమ్యూనిస్టుల ప్రధాన లక్ష్యమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. మండలంలోని చిన్నమునగాలలో సీపీఎం నాయకుడు పాపగంటి ఏసు సంస్మరణ సభ బుధవారం చింతనిప్పు నరసింహారావు అధ్యక్షతన జరగగా తమ్మినేని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆర్ఎస్ఎస్ సహకారంతో ముస్లింలు, దళితులపై దాడులు చేస్తూ మతోన్మాద రాజకీయాలకు ఆజ్యం పోస్తోందని ఆరోపించారు. నాయకులు భూక్యా వీరభద్రం, చెరుకుమల్లి కుటుంబరావు, కాంపల్లి స్వప్న, బోయినపల్లి శ్రీనివాసరావు, మోహన్‌రావు, పద్మ, మురళి, వెంకటేశ్, నరసింహారావు, దానేశ్, దానయ్య పాల్గొన్నారు.

పాతికేళ్ల తర్వాత కుటుంబం చెంతకు..

నారాయణపేట జిల్లా వాసిని అప్పగించిన 'అన్నం'


శ్రీనును తల్లికి అప్పగిస్తున్న శ్రీనివాసరావు

ఖమ్మంఅర్బన్: మతిస్థిమితం లేని వ్యక్తిని పాతికేళ్ల తర్వాత ఖమ్మంలోని అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యాన తల్లి చెంతకు చేర్చారు. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం మంతన్‌గోడ్ గ్రామానికి చెందిన కొల్లూరి శ్రీనుకు మతిస్థిమితం లేకపోవడంతో 25 ఏళ్ల కిందట ఇంటి నుంచి వెళ్లిపోయాడు. అక్కడక్కడా తిరుగుతూ ఖమ్మం చేరుకున్న ఆయన ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుండడంతో పోలీసులు అన్నం ఫౌండేషన్‌కు అప్పగించారు. అక్కడ వైద్యం అందించడంతో కోలుకున్న శ్రీను తన వివరాలు వెల్లడించడంతో మత్కల్ సీఐకి సమాచారం ఇచ్చారు. అయితే, శ్రీను తండ్రి కొన్నాళ్ల కిందట చనిపోగా.. తల్లి ఆర్థిక పరిస్థితి బాగాలేక ఖమ్మం వచ్చే పరిస్థితి లేదని తెలిపింది. దీంతో అన్నం ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు తదితరులు కొల్లూరి శ్రీనును బుధవారం తీసుకెళ్లి తల్లి పోలమ్మ, బంధువులకు అప్పగించగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

పతకాలు అందుకున్న పోలీసు ఉద్యోగులు



హోంమంత్రి నుంచి పతకం అందుకుంటున్న ట్రాఫిక్ సీఐ అంజలి, కానిస్టేబుల్ అంజనేయులు

ఖమ్మంక్రైం/బోనకల్/చింతకాని/తల్లాడ: పోలీసు శాఖలోని జిల్లా ఉద్యోగులు సేవా పతకాలు అందుకున్నారు. ఖమ్మం ట్రాఫిక్ సీఐ అంజలి ఉత్కృష్ట సేవా పతకం, ఇంటెలిజెన్స్ ఏఎస్పీ సాయిబాబాకు మహోన్నత పతకం, ఏఆర్ ఎస్ఐ గౌస్‌పాషాకు మహోన్నత సేవా పతకం, ట్రాఫిక్ ఎస్ఐ వెంకటాచారి, సీసీ ఆర్బీ కానిస్టేబుల్ శ్రీనివాసరావు, ట్రాఫిక్ కానిస్టేబుల్ పాపారావుకు ఉత్తమ సేవా పతకాలను హైదరాబాద్‌లో బుధవారం హోంమంత్రి మహమూద్ అలీ, డీజీపీ అంజనీకుమార్ అందజేశారు. తల్లాడ హెడ్ కానిస్టేబుల్ కె.అంజనేయులు కూడా అవార్డు అందుకోగా, హైదరాబాద్‌లో విధులు నిర్వర్తిస్తున్న బోనకల్ మండలం గోవిందాపురం వాసి ఏసీపీ వి.ఏడుకొండలు, చింతకాని మండలం జగన్నాథపురానికి చెందిన గంటెల ఈశ్వరరావు, లచ్చగూడెంనకు చెందిన సట్టు భరత్ అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు.